కూటమి అభ్యర్థులదే విజయం



ఆర్వో గీతాంజలి శర్మ నుంచి డిక్లరేషన్ ఫాం అందుకుంటున్న టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులపై విజయం

గన్నవరం: గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యునిగా టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు విజయం సాధించారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్‌పై 37,628 ఓట్ల ఆధిక్యంతో ఆయన గెలుపొందారు. నియోజకవర్గ ఓట్ల లెక్కింపు ప్రక్రియ మంగళవారం మచిలీపట్నంలోని కృష్ణా విశ్వవిద్యాలయంలో జరిగింది. నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి, జేసీ గీతాంజలి శర్మ పర్యవేక్షణలో ఉదయం ఎనిమిది గంటలకు పోస్టల్ బ్యాలెట్ల కౌంటింగ్‌తో ప్రక్రియ ప్రారంభమైంది. అనంతరం ప్రారంభమైన మొదటి రౌండ్ కౌంటింగ్ నుంచి టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఆధిక్యత కనబరుస్తూ వచ్చారు. సాయంత్రానికి మొత్తం 22 రౌండ్ల కౌంటింగ్ పూర్తికాగా వైఎస్సార్ సీపీ అభ్యర్థి వంశీమోహన్‌పై 37,628 ఓట్ల ఆధిక్యంతో యార్లగడ్డ గెలుపొందారు. పోస్టల్ బ్యాలెట్లు, హోం బ్యాలెట్లతో కలిపి మొత్తం పోలైన 2,37,044 ఓట్లలో యార్లగడ్డకు 1,35,552 ఓట్లు, వంశీమోహన్‌కు 97,924 ఓట్లు వచ్చాయి. నోటాకు 1,731 ఓట్లు రాగా, సీపీఎం 1,219 ఓట్లు సాధించాయి. ఇంకా తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ అభ్యర్థి తాడంకి జగదీష్ రామచంద్రరావుకు 704, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి పొట్లూరి రవీంద్ర కుమార్‌కు 602, ఆల్ ఇండియా పార్వర్డ్ పార్టీ అభ్యర్థి దొండపాటి ఆనంద్ ప్రసాద్‌కు 256 ఓట్లు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థులు ప్రత్తిపాటి అరుణకుమారికి 147, కొర్రపోలు శ్రీనివాసరావుకు 349, గుంటుపల్లి ఉమామహేశ్వరరావుకు 107, పొట్లూరి శ్రీదేవికి 95, వల్లభనేని మోహన్‌వంశీకృష్ణకు 636, సర్నాల విజయదుర్గకు 203 ఓట్లు పోలయ్యాయి.

పెనమలూరులో బోడె ప్రసాద్ విజయం

కంకిపాడు: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో తుది అంకమైన ఓట్ల లెక్కింపు మంగళవారం జరిగింది. పెనమలూరు అసెంబ్లీ స్థానాన్ని టీడీపీ కై వసం చేసుకుంది. బీజేపీ, జనసేనతో కలిసి టీడీపీ కూటమిగా ఏర్పడింది. కూటమి అభ్యర్థిగా టీడీపీకి చెందిన బోడె ప్రసాద్ పోటీ చేయగా, వైఎస్సార్ సీపీ నుంచి జోగి రమేష్ బరిలో నిలిచారు. వీరితో పాటు మరో తొమ్మిది మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. పెనమలూరు నియోజకవర్గానికి సంబంధించి ఓట్లను మచిలీపట్నంలోని కృష్ణా విశ్వవిద్యాలయంలో లెక్కించారు. 14 టేబుళ్లలో 22 రౌండ్లలో ఓట్ల లెక్కింపును అధికారులు పూర్తి చేశారు. టీడీపీ అభ్యర్థి బోడె ప్రసాద్‌కు 1,44,912 ఓట్లు పోలవ్వగా వైఎస్సార్ సీపీ అభ్యర్థి జోగి రమేష్‌కు 84,997 ఓట్లు లభించాయి. 59,915 ఓట్ల ఆధిక్యంతో బోడె ప్రసాద్ విజయాన్ని దక్కించుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎలిసెల సుబ్రహ్మణ్యంకు 2,596 ఓట్లు, బీఎస్పీ అభ్యర్థి ఎస్.మహేశ్వరరావుకు 716 ఓట్లు, పిరమిడ్ పార్టీ అభ్యర్థి చక్కా ఏడుకొండలుకు 585 ఓట్లు, స్వతంత్రులు కె.దుర్గారావు పచ్చిపాలకు 458 ఓట్లు, భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి గుర్రాల హర్షితకు 185 ఓట్లు, తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ అభ్యర్థి మరీదు శశిధర్‌కు 165 ఓట్లు, స్వతంత్రులు మరదాని విజయకు 145, గోగం రాముకు 140, జైభీమ్ రావ్ భారత్ పార్టీ అభ్యర్థి సదర్ల ప్రసాదరావుకు 130 ఓట్లు, నోటాకు 1,510 ఓట్లు పోలయ్యాయి.



కృష్ణా విశ్వవిద్యాలయంలో టేబుల్స్ వారిగా జరుగుతున్న కౌంటింగ్ ప్రక్రియ



బోడె ప్రసాద్, టీడీపీ అభ్యర్థి



జోగి రమేష్, వైఎస్సార్ సీపీ అభ్యర్థి

రౌండ్ల వారిగా వైఎస్సార్ సీపీ, టీడీపీకి వచ్చిన గన్నవరం ఓట్ల వివరాలు:

రౌండ్	వైఎస్సార్ సీపీ	టీడీపీ	మెజారిటీ
1.	5,545	7,039	1,494
2.	3,580	6,498	2,918
3.	3,551	8,319	4,768
4.	3,023	8,118	5,095
5.	4,899	7,648	2,749
6.	4,411	7,416	3,005
7.	4,537	5,195	658
8.	5,154	5,456	302
9.	4,803	5,403	600
10.	3,858	5,536	1,678
11.	4,174	6,299	2,125
12.	4,548	5,655	1,107
13.	5,622	6,436	814
14.	4,430	5,048	618
15.	4,790	5,843	1,053
16.	3,885	5,861	1,976
17.	4,274	5,449	1,175
18.	3,657	5,120	1,463
19.	4,349	6,120	1,771
20.	4,186	4,793	607
21.	4,856	5,184	328
22.	4,058	4,318	260
23.	772	1,339	567
పోస్టల్, హోం బ్యాలెట్లు	962	1459	497
మొత్తం	97,924	1,35,552	37,628

క్లుప్తంగా

అభయాంజనేయస్వామి సన్నిధిలో అన్నదానం

హనుమాన్‌జంక్షన్ రూరల్: స్థానిక ప్రసిద్ధ అభయాంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం విశేష పూజలు, అన్నదానం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి హనుమంతుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అభయాంజనేయునికి తమలపాకులతో పూజలు వైభవంగా జరిగాయి. అనంతరం ఆలయ ప్రాంగణంలో 200 మంది భక్తులకు ఉయ్యాల దుర్గాప్రసాద్, యామినీ లక్ష్మి దంపతులు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆలయ ఈఓ కూచిపూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి 50వేలు విరాళం



మధురానగర్(విజయవాడసెంట్రల్): ఆంధ్రా షిర్డీ ముత్యాలంపాడు శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో నిత్యాన్నదానానికి మంగళవారం సాయంత్రం దాతలు జానపాటి సుధాకర్‌రావు, రమాదేవి దంపతులు రూ. 50,116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ మందిరంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతృప్తి ఇచ్చిందన్నారు. మందిర అభివృద్ధి సేవల్లో తాము కూడా భాగస్వామి కావాలనే ఉద్దేశంతో విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. మందిర గౌరవాధ్యక్షుడు గౌతంరెడ్డి మాట్లాడుతూ మందిరంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. భక్తులు, దాతల మనోభావాలకు అనుగుణంగా సేవలు అందిస్తున్నామన్నారు. దాతలు జానపాటి సుధాకర్‌రావు, రమాదేవి దంపతులను బాబావారి శేషవస్త్రం, చిత్రపటంతో సత్కరించారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో అభిషేకం



పెనమలూరు: యనమలకుదురు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీపార్వతి సమేత శ్రీరామలింగేశ్వర స్వామివారి దేవాలయంలో మంగళవారం త్రయోదశి సందర్భంగా ప్రదోష కాలంలో శ్రీమహానందీశ్వర స్వామివారికి అభిషేకం, అర్చన నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు జీఆర్‌వీ సాగర్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ఈఓ ఎం.గంగాధరరావు పూజా కార్యక్రమాలను పర్యవేక్షించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

అల్లర్లు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు

గన్నవరం: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సెక్షన్ 144 యాక్ట్ 30ను అమలులోకి తీసుకువచ్చారు. గన్నవరంతో పాటు పలు గ్రామాల కూడళ్ల వద్ద పోలీస్ పికెట్లను ఏర్పాటు చేశారు. మెడికల్ షాపులు, పాల బూత్‌లు మినహా మిగిలిన దుకాణాలను మూసివేశారు. దీంతో సాయంత్రం వరకు ఎటువంటి ఘటనలు జరగకుండా నివారించారు. అయితే ఫలితాలు వెలువడినప్పటి నుంచి టీడీపీ నేతలు ర్యాలీలు నిర్వహించడంతో పాటు భారీగా బాణసంచా కాల్చారు. ర్యాలీలపై నిషేధం ఉన్నప్పటికి పోలీసులు మాత్రం అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. దీంతో టీడీపీ నేతలు రోడ్లపై హల్‌చల్ చేశారు.

నందీశ్వరుడికి పంచామృత అభిషేకాలు



చిట్టినగర్(విజయవాడపశ్చిమ): వైశాఖ బహుళ త్రయోదశిని పురస్కరించుకుని పాలప్రాజెక్టు సమీపంలోని విజయదుర్గా రామలింగేశ్వర స్వామి సన్నిధిలో నందీశ్వరుడికి మంగళవారం సాయంత్రం విశేష అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చింతలపాటి సుబ్రహ్మణ్యశాస్త్రి, పవన్‌కుమార్ శర్మ నందీశ్వరుడికి 11 రకాల ద్రవ్యాలు, పంచామృతాలతో అభిషేకాలు, విశేష అలంకరణ, పూజా కార్యక్రమాలను చేశారు. పలువురు ఉభయదాతలు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి పంచహారతుల సేవ నిర్వహించారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

కంకిపాడు: విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లోనూ రాణించాలని గోసాల హెచ్ఎంకే హైస్కూల్ ప్రిన్సిపాల్ సుక్‌మిత్ కౌర్ అన్నారు. జిల్లా క్రీడా సాధికార సంస్థ పర్యవేక్షణలో హెచ్ఎంకే స్కూల్‌లో నిర్వహించిన వేసవి క్రీడా శిబిరం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఫుట్‌బాల్, వాలీబాల్, ఇతర క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ సుక్‌మిత్ కౌర్ పతకాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో శారీరక వికాసం, ధృఢత్వం ఏర్పడతాయన్నారు. క్రమశిక్షణ, ఏకాగ్రత అలవడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కోచ్ రాజును ప్రత్యేకంగా అభినందించారు.



పతకాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ సుక్‌మిత్ కౌర్

అలరించిన నృత్య ప్రదర్శన



నృత్య ప్రదర్శన చేస్తున్న చిన్నారులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో మంగళవారం శ్రీనటరాజ నృత్యాలయానికి చెందిన పలువురు నృత్యకారులు ప్రదర్శించిన ఆంధ్ర నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. సాయంత్రం అమ్మవారి పంచహారతుల అనంతరం నృత్యాలయానికి చెందిన ఏ.విజయలక్ష్మి శిష్య బృందం పలు కీర్తనలకు నృత్య ప్రదర్శన ఇచ్చింది. అమ్మవారిని దర్శించుకుని రాజగోపురం వద్దకు చేరుకున్న భక్తులు నృత్య ప్రదర్శనను ఎంతో ఆసక్తిగా వీక్షించారు. అనంతరం కళాబృంద సభ్యులకు అమ్మవారి దర్శనం కల్పించిన దేవస్థాన అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు.

విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

జగ్గయ్యపేట అర్బన్: గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాధికారి ఆలేటి ప్రభ తెలిపారు. పట్టణంలోని జిల్లా గ్రేడ్–1 స్థాయి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ఉత్సాహంగా కొనసాగుతుంది. పలువురు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు పలు అంశాల గురించి బోధిస్తూ వాటికి సంబంధించిన విజ్ఞానం పట్ల అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా 17వ రోజు మంగళవారం విద్యార్థులతో పుస్తక పఠనం చేయించారు. నీతి కథలు చెప్పించారు. దేశ భక్తిగేయాలు ఆలపించారు. అనంతరం ఆటా పాటా కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది శ్యామల, సత్యావతి, రమేష్, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.



పేట గ్రంథాలయంలో పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

ఉత్సాహంగా వేసవి విజ్ఞాన శిబిరాలు



ఉంగుటూరులో పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు



తెన్నేరు గ్రంథాలయంలో చిత్రలేఖనంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు



వీరవల్లి గ్రంథాలయంలో విద్యార్థులు


ఉంగుటూరు: మండలంలోని జిల్లా శాఖా గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు మంగళవారం ఉత్సాహంగా కొనసాగాయి. శిబిరాలకు విద్యార్థుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. తేలప్రోలు, ఉంగుటూరు, ఆత్కూరు, మానికొండ గ్రామాల్లోని గ్రంథాలయల్లో విద్యార్థులతో పుస్తక పఠనం, కథలు, న్యూస్ పేపర్ చదివించారు. అనంతరం విద్యార్థులకు క్యారమ్స్, స్నేక్ అండ్ లేడర్, లెమన్ స్పూన్ వంటి వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు.

వేసవి శిబిరాలతో నైపుణ్యాలకు పదును

కంకిపాడు: వేసవి శిబిరాలతో నైపుణ్యాలకు పదును పెరుగుతుందని తెన్నేరు గ్రంథాలయాధికారి ఎస్.సునీత అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా తెన్నేరు శాఖా గ్రంథాలయంలో మంగళవారం విద్యార్థులకు చిత్రలేఖనంలో పోటీలు నిర్వహించారు. భగవద్గీత శ్లోకాల పారాయణం, కథల పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారి సునీత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని సూచించారు. వేసవి శిబిరాన్ని ఆమె పర్యవేక్షించారు.

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం వీరవల్లిలోని గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. వేసవి సెలవుల నేపథ్యంలో చిన్నారులకు ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వివిధ రకాల అంశాలపై గ్రంథాలయంలో శిక్షణ కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. లైబ్రేరియన్ స్వర్ణలతాదేవి, రిటైర్డ్ ఉద్యోగి ఎన్.బాబురావు నేతృత్వంలో విద్యార్థులకు కథలు చెప్పడం, వారితో కథలు చదివించడం, జనరల్ నాలెడ్జ్, నృత్యాలు, చెస్, క్యారమ్స్ వంటి ఇండోర్ గేమ్స్ కార్యక్రమాలను నిర్వహించారు.

సంధ్యా సమయాన..



నగరంలో మంగళవారం సాయంత్రం ఆకాశంలో ఎర్రని కాంతులతో సూర్యుడు ప్రకాశిస్తున్న దృశ్యాన్ని సాక్షి కెమెరా క్లిక్‌మనిపించింది. - సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

ఆరుద్రకు ఘన నివాళి



ఆరుద్ర చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

గుడివాడటౌన్: ప్రముఖ కవి, సాహితీవేత్త ఆరుద్ర వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విప్లవ సాహితీ సాహిత్య గీత రచయితగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పేరు ప్రఖ్యాతులు గాంచిన ఆరుద్ర గొప్పదనాన్ని పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్‌సీపీ రెడ్డి, సాహితీవేత్తలు మాల్యాద్రి, లంకా సురేంక్షద, రూప, అవిర్నేని వెంకటేశ్వరరావు, అరుణ, నాయకులు వీరమ్మ, ప్రభుదాసు, బీవీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు



మధురానగర్(విజయవాడసెంట్రల్): ముత్యాలంపాడు శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలోని శ్రీఆంజనేయస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి విశేషంగా అప్పాలు, వడలు నైవేద్యంగా సమర్పించి సిందూరం, ఆకు పూజలు చేసి ప్రత్యేక హారతులు ఇచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

సీలింగ్ ఫ్యాన్ అందజేత

తిరువూరు: స్థానిక గ్రేడ్–1 శాఖా గ్రంథాలయానికి జెడ్పీ బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయిని భరతకుమారి మంగళవారం సీలింగ్ ఫ్యాను వితరణగా ఇచ్చారు. గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా గత నెల రోజులుగా విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలలో గ్రంథాలయాధికారి పద్మావతికి ఫ్యాను బహుకరించారు. విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న గ్రంథాలయాధికారి పద్మావతిని అభినందించారు.

నగరం.. నిర్మానుష్యం









ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో మంగళవారం విజయవాడ నగరం నిర్మానుష్యంగా మారింది. ప్రధాన రహదారుల్లోని అన్ని వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూతవేయడంతో కర్ఫ్యూ వాతావరణాన్ని తలపించింది. – సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

క్లుప్తంగా

అభయాంజనేయస్వామి సన్నిధిలో అన్నదానం

హనుమాన్‌జంక్షన్‌ రూరల్‌: స్థానిక ప్రసిద్ధ అభయాంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం విశేష పూజలు, అన్నదానం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి హనుమంతుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అభయాంజనేయునికి తమలపాకులతో పూజలు వైభవంగా జరిగాయి. అనంతరం ఆలయ ప్రాంగణంలో 200 మంది భక్తులకు ఉయ్యాల దుర్గాప్రసాద్‌, యామినీ లక్ష్మి దంపతులు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆలయ ఈఓ కూచిపూడి శ్రీనివాస్‌ పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి 50వేలు విరాళం



మధురానగర్‌(విజయవాడసెంట్రల్‌): ఆంధ్రా షిర్డీ ముత్యాలంపాడు శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో నిత్యాన్నదానానికి మంగళవారం సాయంత్రం దాతలు జానపాటి సుధాకర్‌రావు, రమాదేవి దంపతులు రూ. 50,116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ మందిరంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతృప్తి ఇచ్చిందన్నారు. మందిర అభివృద్ధి సేవల్లో తాము కూడా భాగస్వామి కావాలనే ఉద్దేశంతో విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. మందిర గౌరవాధ్యక్షుడు గౌతంరెడ్డి మాట్లాడుతూ మందిరంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. భక్తులు, దాతల మనోభావాలకు అనుగుణంగా సేవలు అందిస్తున్నామన్నారు. దాతలు జానపాటి సుధాకర్‌రావు, రమాదేవి దంపతులను బాబావారి శేషవస్త్రం, చిత్రపటంతో సత్కరించారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో అభిషేకం



పెనమలూరు: యనమలకుదురు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీపార్వతి సమేత శ్రీరామలింగేశ్వర స్వామివారి దేవాలయంలో మంగళవారం త్రయోదశి సందర్భంగా ప్రదోష కాలంలో శ్రీమహానందీశ్వర స్వామివారికి అభిషేకం, అర్చన నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు జీఆర్‌వీ సాగర్‌ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ఈఓ ఎం.గంగాధరరావు పూజా కార్యక్రమాలను పర్యవేక్షించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

అల్లర్లు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు

గన్నవరం: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌ సందర్భంగా మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సెక్షన్‌ 144 యాక్ట్‌ 30ను అమలులోకి తీసుకువచ్చారు. గన్నవరంతో పాటు పలు గ్రామాల కూడళ్ల వద్ద పోలీస్‌ పికెట్లను ఏర్పాటు చేశారు. మెడికల్‌ షాపులు, పాల బూత్‌లు మినహా మిగిలిన దుకాణాలను మూసివేశారు. దీంతో సాయంత్రం వరకు ఎటువంటి ఘటనలు జరగకుండా నివారించారు. అయితే ఫలితాలు వెలువడినప్పటి నుంచి టీడీపీ నేతలు ర్యాలీలు నిర్వహించడంతో పాటు భారీగా బాణసంచా కాల్చారు. ర్యాలీలపై నిషేధం ఉన్నప్పటికి పోలీసులు మాత్రం అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. దీంతో టీడీపీ నేతలు రోడ్లపై హల్‌చల్‌ చేశారు.

నందీశ్వరుడికి పంచామృత అభిషేకాలు



చిట్టినగర్‌(విజయవాడపశ్చిమ): వైశాఖ బహుళ త్రయోదశిని పురస్కరించుకుని పాలప్రాజెక్టు సమీపంలోని విజయదుర్గా రామలింగేశ్వర స్వామి సన్నిధిలో నందీశ్వరుడికి మంగళవారం సాయంత్రం విశేష అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చింతలపాటి సుబ్రహ్మణ్యశాస్త్రి, పవన్‌కుమార్‌ శర్మ నందీశ్వరుడికి 11 రకాల ద్రవ్యాలు, పంచామృతాలతో అభిషేకాలు, విశేష అలంకరణ, పూజా కార్యక్రమాలను చేశారు. పలువురు ఉభయదాతలు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి పంచహారతుల సేవ నిర్వహించారు.

కూటమి అభ్యర్థులదే విజయం



ఆర్వో గీతాంజలి శర్మ నుంచి డిక్లరేషన్‌ ఫాం అందుకుంటున్న టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాల్లో వైఎస్సార్‌ సీపీ అభ్యర్థులపై విజయం

గన్నవరం: గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యునిగా టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు విజయం సాధించారు. వైఎస్సార్‌ సీపీ అభ్యర్థి డాక్టర్‌ వల్లభనేని వంశీమోహన్‌పై 37,628 ఓట్ల ఆధిక్యంతో ఆయన గెలుపొందారు. నియోజకవర్గ ఓట్ల లెక్కింపు ప్రక్రియ మంగళవారం మచిలీపట్నంలోని కృష్ణా విశ్వవిద్యాలయంలో జరిగింది. నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్‌ అధికారిణి, జేసీ గీతాంజలి శర్మ పర్యవేక్షణలో ఉదయం ఎనిమిది గంటలకు పోస్టల్‌ బ్యాలెట్ల కౌంటింగ్‌తో ప్రక్రియ ప్రారంభమైంది. అనంతరం ప్రారంభమైన మొదటి రౌండ్‌ కౌంటింగ్‌ నుంచి టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఆధిక్యత కనబరుస్తూ వచ్చారు. సాయంత్రానికి మొత్తం 22 రౌండ్ల కౌంటింగ్‌ పూర్తికాగా వైఎస్సార్‌ సీపీ అభ్యర్థి వంశీమోహన్‌పై 37,628 ఓట్ల ఆధిక్యంతో యార్లగడ్డ గెలుపొందారు. పోస్టల్‌ బ్యాలెట్లు, హోం బ్యాలెట్లతో కలిపి మొత్తం పోలైన 2,37,044 ఓట్లలో యార్లగడ్డకు 1,35,552 ఓట్లు, వంశీమోహన్‌కు 97,924 ఓట్లు వచ్చాయి. నోటాకు 1,731 ఓట్లు రాగా, సీపీఎం 1,219 ఓట్లు సాధించాయి. ఇంకా తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ అభ్యర్థి తాడంకి జగదీష్‌ రామచంద్రరావుకు 704, రిపబ్లికన్‌ పార్టీ అభ్యర్థి పొట్లూరి రవీంద్ర కుమార్‌కు 602, ఆల్‌ ఇండియా ఫార్వర్డ్‌ పార్టీ అభ్యర్థి దొండపాటి ఆనంద్‌ ప్రసాద్‌కు 256 ఓట్లు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థులు ప్రత్తిపాటి అరుణకుమారికి 147, కొర్రపోలు శ్రీనివాసరావుకు 349, గుంటుపల్లి ఉమామహేశ్వరరావుకు 107, పొట్లూరి శ్రీదేవికి 95, వల్లభనేని మోహన్‌వంశీకృష్ణకు 636, సర్నాల విజయదుర్గకు 203 ఓట్లు పోలయ్యాయి.

పెనమలూరులో బోడె ప్రసాద్‌ విజయం

కంకిపాడు: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో తుది అంకమైన ఓట్ల లెక్కింపు మంగళవారం జరిగింది. పెనమలూరు అసెంబ్లీ స్థానాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. బీజేపీ, జనసేనతో కలిసి టీడీపీ కూటమిగా ఏర్పడింది. కూటమి అభ్యర్థిగా టీడీపీకి చెందిన బోడె ప్రసాద్‌ పోటీ చేయగా, వైఎస్సార్‌ సీపీ నుంచి జోగి రమేష్‌ బరిలో నిలిచారు. వీరితో పాటు మరో తొమ్మిది మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. పెనమలూరు నియోజకవర్గానికి సంబంధించి ఓట్లను మచిలీపట్నంలోని కృష్ణా విశ్వవిద్యాలయంలో లెక్కించారు. 14 టేబుళ్లలో 22 రౌండ్లలో ఓట్ల లెక్కింపును అధికారులు పూర్తి చేశారు. టీడీపీ అభ్యర్థి బోడె ప్రసాద్‌కు 1,44,912 ఓట్లు పోలవ్వగా వైఎస్సార్‌ సీపీ అభ్యర్థి జోగి రమేష్‌కు 84,997 ఓట్లు లభించాయి. 59,915 ఓట్ల ఆధిక్యంతో బోడె ప్రసాద్‌ విజయాన్ని దక్కించుకున్నారు. కాంగ్రెస్‌ అభ్యర్థి ఎలిసెల సుబ్రహ్మణ్యంకు 2,596 ఓట్లు, బీఎస్పీ అభ్యర్థి ఎస్‌.మహేశ్వరరావుకు 716 ఓట్లు, పిరమిడ్‌ పార్టీ అభ్యర్థి చక్కా ఏడుకొండలుకు 585 ఓట్లు, స్వతంత్రులు కె.దుర్గారావు పచ్చిపాలకు 458 ఓట్లు, భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి గుర్రాల హర్షితకు 185 ఓట్లు, తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ అభ్యర్థి మరీదు శిశిధర్‌కు 165 ఓట్లు, స్వతంత్రులు మరదాని విజయకు 145, గోగం రాముకు 140, జైభీమ్‌ రావ్‌ భారత్‌ పార్టీ అభ్యర్థి సదర్ల ప్రసాదరావుకు 130 ఓట్లు, నోటాకు 1,510 ఓట్లు పోలయ్యాయి.



కృష్ణా విశ్వవిద్యాలయంలో టేబుల్స్‌ వారిగా జరుగుతున్న కౌంటింగ్‌ ప్రక్రియ



బోడె ప్రసాద్‌, టీడీపీ అభ్యర్థి



జోగి రమేష్‌, వైఎస్సార్‌ సీపీ అభ్యర్థి

రౌండ్ల వారిగా వైఎస్సార్‌ సీపీ, టీడీపీకి వచ్చిన గన్నవరం ఓట్ల వివరాలు:

రౌండ్	వైఎస్సార్‌ సీపీ	టీడీపీ	మెజారిటీ
1.	5,545	7,039	1,494
2.	3,580	6,498	2,918
3.	3,551	8,319	4,768
4.	3,023	8,118	5,095
5.	4,899	7,648	2,749
6.	4,411	7,416	3,005
7.	4,537	5,195	658
8.	5,154	5,456	302
9.	4,803	5,403	600
10.	3,858	5,536	1,678
11.	4,174	6,299	2,125
12.	4,548	5,655	1,107
13.	5,622	6,436	814
14.	4,430	5,048	618
15.	4,790	5,843	1,053
16.	3,885	5,861	1,976
17.	4,274	5,449	1,175
18.	3,657	5,120	1,463
19.	4,349	6,120	1,771
20.	4,186	4,793	607
21.	4,856	5,184	328
22.	4,058	4,318	260
23.	772	1,339	567
పోస్టల్‌, హోం బ్యాలెట్లు	962	1459	497
మొత్తం	97,924	1,35,552	37,628

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

కంకిపాడు: విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లోనూ రాణించాలని గోసాల హెచ్‌ఎంకే హైస్కూల్‌ ప్రిన్సిపాల్‌ సుక్‌మిత్‌ కౌర్‌ అన్నారు. జిల్లా క్రీడా సాధికార సంస్థ పర్యవేక్షణలో హెచ్‌ఎంకే స్కూల్‌లో నిర్వహించిన వేసవి క్రీడా శిబిరం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఫుట్‌బాల్‌, వాలీబాల్‌, ఇతర క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రిన్సిపాల్‌ సుక్‌మిత్‌ కౌర్‌ పతకాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో శారీరక వికాసం, ధృఢత్వం ఏర్పడతాయన్నారు. క్రమశిక్షణ, ఏకాగ్రత అలవడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కోచ్‌ రాజును ప్రత్యేకంగా అభినందించారు.



పతకాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్‌ సుక్‌మిత్‌ కౌర్‌

అలరించిన నృత్య ప్రదర్శన



నృత్య ప్రదర్శన చేస్తున్న చిన్నారులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో మంగళవారం శ్రీనటరాజ నృత్యాలయానికి చెందిన పలువురు నృత్యకారులు ప్రదర్శించిన ఆంధ్ర నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. సాయంత్రం అమ్మవారి పంచహారతుల అనంతరం నృత్యాలయానికి చెందిన ఏ.విజయలక్ష్మి శిష్య బృందం పలు కీర్తనలకు నృత్య ప్రదర్శన ఇచ్చింది. అమ్మవారిని దర్శించుకుని రాజగోపురం వద్దకు చేరుకున్న భక్తులు నృత్య ప్రదర్శనను ఎంతో ఆసక్తిగా వీక్షించారు. అనంతరం కళాబృంద సభ్యులకు అమ్మవారి దర్శనం కల్పించిన దేవస్థాన అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు.


విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

జగ్గయ్యపేట అర్బన్‌: గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాధికారి ఆలేటి ప్రభ తెలిపారు. పట్టణంలోని జిల్లా గ్రేడ్‌-1 స్థాయి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ఉత్సాహంగా కొనసాగుతుంది. పలువురు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు పలు అంశాల గురించి బోధిస్తూ వాటికి సంబంధించిన విజ్ఞానం పట్ల అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా 17వ రోజు మంగళవారం విద్యార్థులతో పుస్తక పఠనం చేయించారు. నీతి కథలు చెప్పించారు. దేశ భక్తిగేయాలు ఆలపించారు. అనంతరం ఆటా పాటా కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది శ్యామల, సత్యావతి, రమేష్‌, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.



పేట గ్రంథాలయంలో పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

సంధ్యా సమయాన..



నగరంలో మంగళవారం సాయంత్రం ఆకాశంలో ఎర్రని కాంతులతో సూర్యుడు ప్రకాశిస్తున్న దృశ్యాన్ని సాక్షి కెమెరా క్లిక్‌మనిపించింది. - సాక్షి ఫొటోగ్రాఫర్‌, విజయవాడ

ఉత్సాహంగా వేసవి విజ్ఞాన శిబిరాలు



ఉంగుటూరులో పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

ఉంగుటూరు: మండలంలోని జిల్లా శాఖా గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు మంగళవారం ఉత్సాహంగా కొనసాగాయి. శిబిరాలకు విద్యార్థుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. తేలప్రోలు, ఉంగుటూరు, ఆత్కూరు, మానికొండ గ్రామాల్లోని గ్రంథాలయల్లో విద్యార్థులతో పుస్తక పఠనం, కథలు, న్యూస్‌ పేపర్‌ చదివించారు. అనంతరం విద్యార్థులకు క్యారమ్స్‌, స్నేక్‌ అండ్‌ లేడర్‌, లెమన్‌ స్పూన్‌ వంటి వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు.

వేసవి శిబిరాలతో నైపుణ్యాలకు పదును



తెన్నేరు గ్రంథాలయంలో చిత్రలేఖనంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

కంకిపాడు: వేసవి శిబిరాలతో నైపుణ్యాలకు పదును పెరుగుతుందని తెన్నేరు గ్రంథాలయాధికారి ఎస్‌. సునీత అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా తెన్నేరు శాఖా గ్రంథాలయంలో మంగళవారం విద్యార్థులకు చిత్రలేఖనంలో పోటీలు నిర్వహించారు. భగవద్గీత శ్లోకాల పారాయణం, కథల పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారి సునీత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని సూచించారు. వేసవి శిబిరాన్ని ఆమె పర్యవేక్షించారు.



వీరవల్లి గ్రంథాలయంలో విద్యార్థులు

హనుమాన్‌జంక్షన్‌ రూరల్‌: బాపులపాడు మండలం వీరవల్లిలోని గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. వేసవి సెలవుల నేపథ్యంలో చిన్నారులకు ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వివిధ రకాల అంశాలపై గ్రంథాలయంలో శిక్షణ కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. లైబ్రేరియన్‌ స్వర్ణలతాదేవి, రిటైర్డ్‌ ఉద్యోగి ఎస్‌.బాబురావు నేతృత్వంలో విద్యార్థులకు కథలు చెప్పడం, వారితో కథలు చదివించడం, జనరల్‌ నాలెడ్జ్‌, నృత్యాలు, చెస్‌, క్యారమ్స్‌ వంటి ఇండోర్‌ గేమ్స్‌ కార్యక్రమాలను నిర్వహించారు.

సీలింగ్‌ ఫ్యాన్‌ అందజేత

తిరువూరు: స్థానిక గ్రేడ్‌-1 శాఖా గ్రంథాలయానికి జెడ్పీ బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయిని భరతకుమారి మంగళవారం సీలింగ్‌ ఫ్యాను వితరణగా ఇచ్చారు. గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా గత నెల రోజులుగా విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలలో గ్రంథాలయాధికారి పద్మావతికి ఫ్యాను బహుకరించారు. విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న గ్రంథాలయాధికారి పద్మావతిని అభినందించారు.

ఆరుద్రకు ఘన నివాళి



ఆరుద్ర చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

గుడివాడటౌన్‌: ప్రముఖ కవి, సాహితీవేత్త ఆరుద్ర వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విప్లవ సాహితీ సాహిత్య గీత రచయితగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పేరు ప్రఖ్యాతులు గాంచిన ఆరుద్ర గొప్పదనాన్ని పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్‌సీపీ రెడ్డి, సాహితీవేత్తలు మాల్యాద్రి, లంకా సురేంద్రద, రూప, అవిర్నేని వెంకటేశ్వరరావు, అరుణ, నాయకులు వీరమ్మ, ప్రభుదాసు, బీవీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు



మధురానగర్‌(విజయవాడసెంట్రల్‌): ముత్యాలంపాడు శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలోని శ్రీఆంజనేయస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి విశేషంగా అప్పాలు, వడలు నైవేద్యంగా సమర్పించి సిందూరం, ఆకు పూజలు చేసి ప్రత్యేక హారతులు ఇచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.







నగరం.. నిర్మానుష్యం

ఎన్నికల కౌంటింగ్‌ నేపథ్యంలో మంగళవారం విజయవాడ నగరం నిర్మానుష్యంగా మారింది. ప్రధాన రహదారుల్లోని అన్ని వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూతవేయడంతో కర్ఫ్యూ వాతావరణాన్ని తలపించింది. - సాక్షి ఫొటోగ్రాఫర్‌, విజయవాడ



